**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 01.06.2018.**

## "నవ నిర్మాణ దీక్ష" సందర్భంగా సిబ్బంది మరియు అధికారులకు సూచనలు

విజయవాడ బెంజ్‌సర్కిల్ వద్ద ది.02.06.2018న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న "నవ నిర్మాణ దీక్ష" కార్యక్రమాన్ని పురస్కరించుకుని కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులు, ప్రజలు మరియు పార్టీ శ్రేణులకు అసౌకర్యం కలుగకుండా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవడం జరిగింది.

నవ నిర్మాణ దీక్షను పురస్కరించుకుని నగరంలో విధులు నిర్వహిస్తున్న మరియు వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు ది.01.06.18న బెంజ్ సర్కిల్ వద్ద జ్యోతి కన్వెషన్ హాల్ నందు సమావేశం నిర్వహించి, బందోబస్తులో పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా బందోబస్తు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది మరియు అధికారులు అప్రమత్తంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా సభ ప్రారంభం నుండి సభ ముగిసిన అనంతరం నగరంలో ట్రాఫిక్ సుగమం అయ్యే వరకు వారికి కేటాయించిన నిర్ధిష్ట ప్రదేశాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, సూపర్‌వైజర్ అధికారులు దీనిని పర్యవేక్షించాలన్నారు. గతంలో విజయవంతంగా నిర్వహించిన పలు బందోబస్తుల స్ఫూర్తితో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలియజేశారు.

లా & ఆర్డర్ డిసిపి శ్రీ డా॥గజరావుభూపాల్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంతరాలకు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, కార్యక్రమానికి విచ్చేసే వారిపట్ల మర్యాదగా నడుకుని సమయస్ఫూర్తితో, క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. అలాగే నగరంలో వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు.

అలాగే లా & ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులు బందోబస్తులో పాటించాల్సిన నియమ నిబంధనల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో నగరంలో విధులు నిర్వహిస్తున్న మరియు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--